మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో రూపొందించాలి

**● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్



అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

**బిజినేపల్లి, జనవరి16 ప్రభాతవార్త:** క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండలప్రత్యేకాధికారి, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, ఏవోలు, అన్ని గ్రామాల కార్యదర్శులతో గురువారం ప్రభుత్వసంక్షేమ పథకాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇతర పథకాలపై సమగ్ర పరిశీలన జరిపి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా మండల, గ్రామస్థాయి అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ఈనెల 26న గణతంత్ర దినోత్సవం రోజున లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలు చేస్తున్న పథకాలలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. నేటి నుంచి 20వతేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలనజరిపి జాబితాను రూపొందించాలని తెలిపారు. ఈనెల23, 24 తేదీల్లో గ్రామసభలో జాబితా ఆమోదం ద్వారా అర్హుల జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందించాలన్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారి వార్షిక ఆదాయం రూ.1.50 ఉండాలని, పట్టణాలలో రూ.రెండు లక్షలుగా ఉండాలన్నారు. రేషన్ కార్డులకోసం పేర్ల తొలగింపులు, చేర్పులు, నూతన కార్డుల కోసం అర్హతగల వారి జాబితాను రూపొందించాలన్నారు. వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు సర్వే ప్రక్రియ కానీ వారు ఎవరైనా ఉంటే మిగితా వారి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. అర్హులైన వారిజాబితా రూపొందించి మరో సారి క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించాలన్నారు గ్రామస్థాయి కమిటీలోని సభ్యులు ప్రభుత్వ నియమావలనిఅనుసరించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని కార్యదర్శులను మండల స్థాయి కమిటీ సభ్యులను కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ,తాహసిల్దార్ తప్పనిసరిగా ప్రతిరోజు గ్రామాలను సందర్శించి అర్హుల జాబితా క్షేత్రస్థాయి పరిశీలనపకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాలెం గ్రామపంచాయతీలోని సర్వేనెంబర్ 275/ఆ లో గ్రామపంచాయతీ లేఔట్‌ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీ లించారు. రైతు భరోసా లబ్ధిదారుల వివరా లను క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు, గ్రామంలోని గోదాములు, రైస్‌మిల్లులు ,మైని ంగ్ సంబంధిత భూములు, పరిశ్రమలకు సంబంధించిన భూములను , వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించి, స్పష్ట మైన వివరాలను పకడ్బందీగా రూపొందిం చాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు పాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు సేకరించిన లబ్ధిదారుల వివరాల సమాచారాన్ని, భూ రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట బిజినపల్లి తహసిల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో కతాలప్ప, మండల వ్యవసాయ అధికారి నీతి, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు

# జైపాల్ రెడ్డి జీవిత చరిత్ర యువత తెలుసుకోవాలి

**విలువల కోసం తపించిన వ్యక్తి జైపాల్ రెడ్డి**
**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**
**ఘనంగా జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు**
**దుప్పల్లి శ్రీరాములు, వరకవుల నరహరి రాజుకు**
**2025 సంవత్సర స్ఫూర్తి పురస్కారాలు అందజేత**



జైపాల్ రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 16 ప్రభాతవార్త:** మారుతున్న కాలంలో మారని విలువల కోసం తపించిన వ్యక్తి సూదిని జైపాల్‌రెడ్డి గారు అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని ధర్మాపూర్ జేపిఎన్‌సి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జైపాల్‌రెడ్డి గారు దేశంలో ఉత్తమ పార్లమెంటేరియన్ గానే కాకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం చేసి అత్యంత కీలకపాత్ర పోషించిన మహబూబ్‌నగర్ మట్టిబిడ్డ అని ఆయన చెప్పారు. మచ్చలేని వ్యక్తిత్వం అద్భుతమైన వాగ్ధాటి , ఎవరితోనైనా కలిసిపోయే గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి ఈ కాలంలో మన మధ్యలో ఉండడం మన అదృష్టం అన్నారు. అనేక అభివృద్ధి పనులు చేసినప్పటికీ, గొప్పగా చెప్పుకోకపోవడం వారి సుగుణాలు అని, వారు చేసిన గొప్పపనులకు నిదర్శనం తెలంగాణ రాష్ట్రం అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వారు చేసిన కృషిని ఎప్పటికీ మర్చిపోరాదని, తెలంగాణ ప్రజలు ఎప్పటికీజైపాల్ రెడ్డి గారిని గుర్తించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. అనేక పర్యాయాలు దేశం ఎదుర్కొంటున్న సమస్యలపైన అభ్యంతరకరమైన భాష లేకుండా సున్నితంగా చెప్పడం జైపాల్ రెడ్డికే చెల్లిందని, కేంద్ర ప్రభుత్వంలో పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా, పెట్రోలియం శాఖ మంత్రిగా, పనిచేసినా ఎక్కడా అవినీతికి తావులేకుండా స్వచ్ఛమైన రాజకీయ నాయకుడిగా జైపాల్ రెడ్డి జీవించారని అన్నారు. జైపాల్‌రెడ్డి జీవిత చరిత్రను పార్లమెంటులో వారి ప్రస్థానాన్ని యువతకు నేటి రాజకీయ నాయకులకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తానని, రానున్న విద్యా సంవత్సరంలో వారి జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో ఉండేవిధంగా ఎస్సీఈఆర్టీకి లేఖ వ్రాస్తానని ఆయన చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా మహబూబ్‌నగర్ పట్టణంలోని న్యూటౌన్ ప్రాంతంలోని ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్ ప్రాంతంలో నిర్మిస్తున్న వెజ్ మార్కెట్ భవనంలో జైపాల్ రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డిస్ఫూర్తి పురస్కారం 2025ను దుప్పల్లి శ్రీరాములుకు, వరకవుల నరహరి రాజుకు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేపీయన్సీ చైర్మన్ కేఎస్ రవి కుమార్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, కె యాదవ రెడ్డి ఎక్స్ ఎమ్మెల్సీ, వి.మనోహర్ రెడ్డి, కేవిఎన్ఆర్ , బలగం ఫేం మధు, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

# స్వయం ఉపాధిలపై యువత దృష్టి సారించాలి

**● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ● కొమ్ములగట్టు వెంకటేశ్వరాస్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

**వనపర్తి ప్రతినిధి జనవరి 16 ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామ శివారులో గల కొమ్ముల గట్టు వెంకటేశ్వర స్వామి వారికి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంక్రాంతి పండుగ కనుమ మరుసటి రోజున కొమ్ముల గట్టు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆయన ఆలయన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సతీష్, సుభాష్ గౌడ్, బాల్ రాజ్, ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యోగం స్వయం ఉపాధిలపై యువత దృష్టి సారించాలి:** నేటి యువత ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలని దాంతో యువత భవిష్యత్తు బాగుంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం పెద్దమందడి మండలం వెల్టూర్ జాతీయ రహదారిపై గ్రామ యువకులు బాలకృష్ణ, నవీన్ ఏర్పాటు చేసుకున్న హెల్త్ మార్ట్, బైక్ పాయింట్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి



కొమ్ముల గట్టు వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఉద్యోగాల వేటలో భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉద్యోగ ప్రయత్నాలతో పాటే స్వయం ఉపాధి పై దృష్టి సారిస్తే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకున్న ఇద్దరి యువకులను ఆయన అభినందించారు.

**అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ...**
పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ వీవర్స్ కాలనీలో అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య లోపానికి ప్రధాన కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు వెల్టూరు గ్రామ వీవర్స్ కాలనీలో జిల్లా పరిషత్ నిధుల నుంచి 7 లక్షలు ఖర్చు చేసి అండర్ డ్రైనేజి నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనులను నాణ్యవంతంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

**క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట :** క్రీడల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలో నూతన స్టేడియాలను నిర్మిస్తూ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో గత 5 రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా పోటీల విజేతలకు ఆయన గురువారం బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ఎంతో ప్రోత్సహిస్తుందని అన్నారు. ఉన్నత విద్యతోపాటు క్రీడలపై దృష్టి సారించి యువత సన్మార్గంలో -మిగతా4లో..

## సకాలంలో పనులు పూర్తి చేయాలి

**● జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు**



ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు

**ఇటిక్యాల, జనవరి 16 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు షేక్‌పల్లె, ఇటిక్యాల, కోదండపురం గ్రామ పంచాయతీలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన నాపెడ్ కంపోస్టు పెట్టు రూ. 18 వేలతో, పశువుల షెడ్, రూ. 86 వేలు, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ రూ.25 వేల వ్యయంతో నిర్మించిన పనులను ఆయన పరిశీలించారు. డిసెంబర్ మాసం నుండి మార్చి నెల వరకు వరకు 5 నెలల యాక్షన్ ప్లాన్ క్రింద చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో గల జాబ్ కార్డ్ హోల్డర్లు, 5ఎకరాల కన్నా తక్కువగా ఉండి పశువులు ఉన్న రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులు ఇట్టి పథకం ద్వారా లబ్ధి పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ శివ జ్యోతి, పిఏలు లావణ్య, హసన్, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## కమనీయం ఉమసదుల కళ్యాణం

- ◆ పార్వతీ పరమేశ్వరులకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే
- ◆ అంగరంగ వైభవంగా వేడుక.. భారీగా తరలివచ్చిన భక్తులు



కళ్యాణోత్సవం ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు



స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 16 ప్రభాతవార్త:** భూదేవి మండపంగా.. ఆకాశమే పందిరిగా.. ముల్లోకాల నుంచి దేవతలు ఆశీర్వచనం అందిస్తున్న సమయాన.. అర్చకుల వేద మంత్రోచ్చారణలతో నల్లమల కొండల్లో కొలువుదీరిన పార్వతీ, పరమేశ్వరుల కళ్యాణోత్సవంలో శ్రీ ఉమామహేశ్వరం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా అచ్చంపేట లోని భ్రమరాంబ ఆలయం నుంచి ప్రబోత్సవాన్ని గురువారం తెల్లవరుజామున కొండకిందున్న బోగ మహేశ్వరానికి తీసుకొచ్చారు. కొండపైనున్న మహేశ్వరుడిని పల్లకి సేవలో ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం అర్చకుల -మిగతా4లో..

**నేరాలను నియంత్రించడంలో**

# సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ◆ ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి
- ◆ బంగారు షాపుల యజమానులు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి
- ◆ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్ జనవరి16 ప్రభాతవార్త:** నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకర్ గంజ్ కాలనీలలో 14 వార్డు కౌన్సిలర్ బ్రహ్మం చారి, బులియన్ మర్చంట్ అధ్యక్షులు, అనిల్ కుమార్, సెక్రెటరీ, వేనాచారి, శంకర్ గంజి కాలనీవాసుల సహకారంతో 3 లక్షల 50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కాలనీ వాసులతో కలిసి గురువారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని శంకర్ గంజి, లక్ష్మి నరసింహ స్వామి గుడిలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలలో, గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు షాపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టంను అమర్చుకోవాలని ప్రజలను ఎస్పీ కోరారు. కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ఎవరికైనా కొత్త వ్యక్తులు తారసపడిన తెలుస్తుందని, కాలనీలలో ఎలాంటి అలజడి జరిగిన వెంటనే పోలీసులు చేరుకుని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కాలనీలలో ఉన్న సిసి కెమెరాలు జిపిఎస్ కనెక్ట్ చేయడం వల్ల జిల్లా కమాండ్ కంట్రోల్ నుండి హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీకెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రజలు, వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో, దొంగతనాలు నివారించేందుకు అవకాశం అసాంఘిక కార్యక్రమాలునిర్మూలించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. వనపర్తి పట్టణంలోని వివిధ కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చిన నాయకులను, ప్రజలను ఎస్పీ ప్రతి ఒక్కరిని అభినందించి, ఘనంగాసన్మానించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, క్రిష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి 14వ వార్డ్ కౌన్సిలర్ బ్రహ్మంచారి, బులియన్ మర్చంట్ అధ్యక్షుడు, శ్రీనివాసులు సెక్రెటరీ, వేణచారి, కాలనీ నాయకులు, ప్రజలు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్‌ను రద్దు చేయాలి

**- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, జనవరి 16, ప్రభాతవార్త:** డిండి, ఎత్తిపోతల పథకంలో భాగంగా నల్గొండ జిల్లా శివన్నగూడెంకు కాలువల ద్వారా నీరు అందించేందుకు పూర్వపు వెల్దండ మండలం గోకారంలో నిర్మించనున్న రిజర్వాయర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండలంలోని చెరుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ధ్యాప విజితారెడ్డి తో కలిసి జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ గతంలో ఉన్న ఎమ్మెల్యే హయాంలోనే రిజర్వాయర్‌కు అనుమతులు వచ్చాయని, నేను ఎమ్మెల్యే అయిన తర్వాత రైతులు, కులవృత్తుల వారు, ప్రజలు తమ గోడును నా దగ్గర వెళ్లబుచ్చుకుంటే వారి విజ్ఞప్తి మేరకు అప్పటి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రిజర్వాయర్ పనులను నిలిపివేశానని, ప్రభుత్వం మారిన తర్వాత తిరిగి పనులను ప్రారంభించేందుకు సిద్ధమవడంతో అప్పటికి, ఇప్పటికీ భూముల ధరలుపెరిగాయని భూ నష్టపరిహారానికి 10 సంవత్సరాల క్రితం నిర్ణయించిన ధరనే చెల్లిస్తామంటే రైతులు నష్టపోతారని ఆయన పేర్కొన్నారు. గోకారం, ఎర్రవెల్లి గ్రామాలు మునిగిపోతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిహారాన్ని ఈ ప్రభుత్వం ఇప్పటివరకు డిపిఆర్‌ఓలోనే చేర్చలేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మన ప్రాంతం వారు కాబట్టి రిజర్వాయర్‌పై సమగ్ర విచారణ జరిపి రైతులు కోరిన విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని కోరారు. మద్రాస్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో రిజర్వాయర్‌పై స్టే ఉందని గుర్తు చేశారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు భాస్కర్ రావు, భీమయ్య గౌడ్, నరసింహ ముదిరాజ్, మైసయ్య, మాజీ సర్పంచ్‌సాయికుమార్, నిరంజన్, శేఖర్, జంగిలి యాదగిరి, అశోక్, అల్లాజితో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన సర్వే



వెల్టూర్‌లో సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

**ఉప్పునంతల, జనవరి16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్న రైతు భరోసా సర్వేపై పంచాయతీ కార్యదర్శులకు, మండల వ్యవసాయ అధికారులకు, రెవెన్యూ అధికారులకు అవగాహన కల్పించారు. దీంతో గురువారం మండలంలో అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సర్వే కొనసాగించారు. మండలంలోని వెల్టూరు గ్రామంలో సర్వేనెంబర్ 215లో సర్వే నిర్వహించారు. ఈ సర్వే నెంబర్ లో గతంలో రైతు భరోసా కింద రైతు బంధు పొందే వారిని ప్రస్తుతం మైనింగ్ పనులు చేయడంతో అట్టి వాటి పై మండల స్థాయి అధికారులకునివేదిక సమర్పించినట్లు పంచాయతీ అధికారి ఉమాశంకర్ పేర్కొన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో సర్వే కొనసాగుతున్నట్లు ఎంపీడీఓ మోహన్‌లాల్, మండల పంచాయతీ అధికారి నారాయణ తెలిపారు.

## డి19 కాలువలోకి వదిలిన కెమికల్ నీళ్లు

- ● కెమికల్ నీళ్లతో ప్రజలకు, పంటలకు హాని
- ● స్పందించని అధికారులు
- ● గతవారం నుంచి ఈ సమస్య

**పెబ్బేరు జనవరి 16 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణం కిష్టారెడ్డి పేట నుంచి బున్యాధిపురం వరకు కనిపిస్తున్న రసాయణాలతో నురుగుగా నీళ్లు.. నీళ్ళ తాకిడి ఎక్కువ ఉండడం వలన పెద్ద కాలువలో కనిపించని రసాయన నీళ్లు, డీ 19 కాలువ డ్రాప్‌లు ఉన్న దగ్గర బయట పడుతున్న రసాయన నీళ్లు, బాయిలర్ మిల్లులు, ఫ్యాక్టరీల నుంచి వచ్చే కలుషిత రసాయనాలు అని రైతులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ రసాయన నీళ్ళ వలన పంట పొలాలకు నష్టంకలుగుతుందని పంటలు సరిగా పండటం లేదని, చేతులు, కాళ్ళు దురదలు వస్తున్నాయని మా రైతుల గోడు పట్టించు కోవాలని రైతులు వేడుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికితీసుకెళ్లాలని ఈ రసాయనాలు కలిపిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని బున్యాధిపురం గ్రామ రైతులు కోరుతున్నారు.



కాలువలో కెమికల్ వాటర్ కనిపిస్తున్న దృశ్యం

## లబ్ధిదారులకు ఎల్ఓసీ చెక్కుల అందజేత



అన్నాసాగర్‌లో గోపమ్మకు ఎల్ఓసీ చెక్కును అందజేస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

**భూత్పూర్, జనవరి 16, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి భూత్పూర్ మండలం పలు గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఎల్ఓసీ చెక్కుల్ని గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. మండలంలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన గోపమ్మకు రు. రెండున్నర లక్షలు, లక్ష్మికి రు. 28వేలు, కొత్తూర్ గ్రామానికి చెందిన జయమ్మకు రు. 40వేలు, ఇదే గ్రామానికి చెందిన మరో లబ్ధిదారు జయమ్మకు రు. 18వేలు, తాటిపర్తి గ్రామానికి చెందిన జ్యోతికి రు. 60వేలు, యాదయ్యకు రు. 15వేల చెక్కుల్ని కేసిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డితో పాటు నాయకులు దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి, వడ్డె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన

### పారదర్శకంగా లబ్ధిదారుల నమోదు : ఎంపీడీవో

**నవాబుపేట, జనవరి 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలులోకి తెస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా గురువారం నవాబ్‌పేట్ మండల పరిధిలోని కూచూరు, ఇప్పటూరు, కారూరు, మల్రెడ్డిపల్లి, చెన్నారెడ్డిపల్లి గ్రామాలలో ప్రత్యేక అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచా యతీ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో ప్రభత్వసంక్షేమ పథకాల అమలుపై సమీక్ష పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగాఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ నెల 21 నుండి చేపట్టనున్న గ్రామసభలలో ఆ జాబితాను ప్రవేశపెట్టి, ఆమోదం పొందిన మీదట అర్హుల జాబితాను కలెక్టర్ కార్యాలయంలో సబ్మిట్ చేయనున్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన కుటుంబానికి సంవత్సరానికి రూ. 12 వేలు మొదటి విడతగా రూ. 6వేలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, అగ్రికల్చర్ ఏఈ శంకరమ్మ (శ్వేత), కూచూరు విలేజ్ సెక్రటరీ విజయలక్ష్మి, ఎన్ఆర్ఈజిఎస్, టిఏ ముజీబ్, రామాంజనేయులు తోపాటు కూచూరు గ్రామ ప్రజా ప్రతినిధులు రామచంద్రారెడ్డి, నారాయణరెడ్డి, తాణెం సురేష్, సంతోష్, పిట్టలరవి, శేఖర్‌జోగు శ్రీనివాసులు, కరోబార్ చంద్రయ్య, రాములు, గ్రామస్తులు, యువకులు గ్రామసభలో పాల్గొన్నారు.



లబ్ధిదారులను పరిశీలిస్తున్న అధికారులు

## ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి : ఎస్సై

**నారాయణపేట టౌన్, జనవరి16 ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనం నడిపి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగించకపోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది. నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రధాన రహదారిపై ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి హెల్మెట్ లేని 23 వాహ నాలను సీజ్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల చాలా వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నాయని రోడ్డు ప్రమాదాలు నివారణ ధ్యేయంగా హెల్మెట్ వినియోగించని ద్విచక్ర వాహనా దారులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్ప కుండా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించు కోవాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లువాహనాలు నడుపు రాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు.



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## కార్యకర్తను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు జనవరి 16 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం కంచరావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గతవారం బైక్ యాక్సిడెంట్ లో గాయపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మంగలి భాస్కర్ కుమారుడు మంగలి కౌశిక్ ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాస్పిటల్ కి వెళ్లి బాధితున్ని పరామర్శించి పార్టీ పరంగా కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. అలాగే బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, వెంకటేసాగర్, సురేందర్ గౌడ్, గంధం రంజిత్ కుమార్, మాజీ డైరెక్టర్ రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంధం రాముడు, గంధం నాగరాజు, అన్నె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**అడ్డాకుల, జనవరి 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్ద మునగల్చేడ్ గ్రామానికి చెందిన ఎండి జాంగిర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. జాంగిర్ కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు 2003, 2004 పదవ తరగతి బ్యాచ్ స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి స్నేహితులందరూ కలిసి మానవతా దృక్పథంతో జాంగిర్ భార్య నసియా బేగం కుటుంబానికి రూ. 26వేల ఆర్థిక సాయం అందజేశారు. స్నేహమంటే కేవలం స్కూలు కాలేజీలు దాటే వరకుకాదు లోకం విడిచి వెళ్లిన తర్వాత కూడా స్నేహం తోడు ఉంటుందని చాటి చెప్పారు. జహంగీర్ కుటుంబానికి స్నేహితులు మనోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు చంద్రశేఖర్, డిశ్రీనివాసులు, శీను నాయక్, రాజు, నరేష్ సాగర్, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్, మల్లేష్, రాజ్ కుమార్, వహీద్, సాయికుమార్, పాల్గొన్నారు.



స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

**నారాయణపేట టౌన్, జనవరి 16 ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోటకొండ మాజీ సర్పంచ్ జయలక్ష్మి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. విజేతలైన జట్లకు బహుమతులు అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ యువకులు క్రీడలలో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. కోటకొండ గ్రామంలో గొప్ప క్రీడాకారులు ఉండడం గర్వకారణమన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసాని తో పాటు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఫైనల్లో మొదటి విజేతగా నిలిచిన స్కై వారియర్‌కు పదివేల నగదుతో పాటు కప్పును అందజేశారు. రెండో విజేతగా నిలిచిన రేసింగ్ స్టార్స్‌కు ఐదువేల నగదుతో పాటు కప్పును అందజేశారు. అలాగే టోర్నమెంట్ మొత్తంలో బెస్ట్ సీజన్ ఆఫ్ బ్యాట్ మెన్‌గా ముస్తఫా, బెస్ట్ బౌలర్గా జహీర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా వివేక్ లకు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సౌజన్య, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు బోయ రవి, అంజి నాయకులుచెన్నారెడ్డి, నారాయణ, కె. దస్తప్ప, భీమేష్, ఇస్మాయిల్, సుభాష్, మంగలి హనుమంతు, అబ్దుల్‌రెహమాన్, ప్రభాకర్, శేఖర్‌రాజు, బాలస్వామితోబాటు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

### వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని..

## పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా తీర్మాణం

**ప్రతిపాదన సమావేశంలో ఐక్యత చాటుకున్న ప్రజా ప్రతినిధులు**

**ఉప్పునుంతల, జనవరి 16 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గురువారం శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిలోని వెల్టూరు స్టేజి వద్ద వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జక్కా చంద్రశేఖర్‌రెడ్డి, మేడసాని విజయేందర్ రెడ్డి, మారం సురేష్‌రెడ్డి లో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన వారు ఐక్యత చాటుకుంటూ ప్రత్యేక మండల కేంద్రంగా వెల్టూరు గ్రామాన్ని ప్రకటించే వరకు ఉద్యమ నాయకులు, వెల్టూరు మాజీ ఎంపీటీసీ రెడ్డి రెడ్డి రంగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో జరిగిన ప్రతిపాదన సన్నాహక సమావేశంలో పలువురు పాల్గొని వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించంతవరకు సంఘటితంగా పోరాటం చేద్దామని పలువురు పేర్కొన్నారు. సుదూర ప్రాంతంలో ఉన్న ఉప్పునుంతల మండలంలో ఇప్పటివరకు సరైన పదవులు తమకు దక్కలేదని, కీలకమైన పదవులు పదమర గ్రామాల వారే పరి పాలించారని, తమ గ్రామాల పట్ల వారుచూపుతున్న వివక్షతను మేముతట్టు కోలేమని భవిష్యత్తులో వెల్టూరు మండల కేంద్రంగా ప్రకటిస్తే తమకు న్యాయం జరుగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం జెడ్పిటిసిగా మారం నిరంజన్ రెడ్డి తప్ప ఎవరు కీలకమైన పదవులు పని చేయలేదని, తమకు న్యాయం జరగలేదని ఇలా అన్యాయం జరిగితే ఊరుకోబమని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. వెల్టూరు మండల కేంద్రంగా ప్రకటించేంత వరకు ఈ త్యాగనికైనా సిద్ధమవుతామని ప్రతిపాదన సన్నాహక సమావేశంలో కొరటికల్ మాజీ సర్పంచ్ నాగయ్య గౌడ్ ప్రతిపాదించగా హాజరైన ప్రతి ఒక్కరు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గురువారం నిర్వహించిన సమావేశానికి హాజరు గాని ప్రజాప్రతినిధులు, ప్రజలు ఇకనుంచి నిర్వహించే ఆందోళన కార్యక్రమాలకు భారీ సంఖ్యలో హాజరై పోరాటం కొనసాగిద్దామని ప్రతిపాదన సన్నాహక కమిటీ చైర్మన్ రెడ్డి రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రతిపాదన సన్నాహక సమావేశంలో వెల్టూరు మాజీ ఎంపీటీసీ రెడ్డి రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లతీపూర్ బాలకృష్ణారెడ్డి, గోపిరెడ్డి రఘుపతి రెడ్డి, మత్స్యకారుల జిల్లా సంఘం నాయకులు, బీసీ సెల్ నాయకులు పెబ్బేటి నిరంజన్, మాజీ సర్పంచులు జక్కా చంద్రశేఖర్ రెడ్డి, గోపిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగయ్య గౌడు, గుడ్ల నర్వ లక్ష్మయ్య, గున్నమోని లింగమయ్య యాదవ్, కాశన్న, వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ ప్రొ॥చల్లమల్ల లింగమయ్యగౌడ్, ప్రతిపాదన సన్నాహక కమిటీ నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా. గోవర్ధన్‌రెడ్డి, మేడసాని విజయేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి, మారం సురేష్ రెడ్డి, బూసిరాజు మల్లయ్య, గుద్దటి బాలరాజు, పెనిమిళ్ళ అంజి, గువ్వలోనిపల్లి, జనార్ధన్ రెడ్డి, కుష్కే బాలరాజు, అయ్యవారిపల్లి నరేందర్‌రెడ్డి, వివిధగ్రామాల నుంచిఅధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వెల్టూర్ సమావేశంలో ఐక్యత చాటుకున్న గ్రామాల ప్రజలు

## రైతు భరోసా సర్వేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

◆ ఎంపీడీఓ మోహన్‌లాల్

**ఉప్పునుంతల, జనవరి16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా సర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ మోహన్ లాల్, తహసీల్దార్ ప్రమీల కోరారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల రైతు కేంద్రం లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు అంశాలపై పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ అధికారులకు అవగాహన కల్పించారు. గురువారం నుంచి మండలంలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి రైతు భరోసా పై ఒక నివేదిక అందజేయాలని సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. మండలంలో సర్వే కొనసాగేలా రైతులను, స్థానిక నాయకులు , ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీఓ మోహన్ లాల్ తో పాటు తహసీల్దార్ ప్రమీల, మండల పంచాయతీ అధికారి నారాయణ, ఉప తహసీల్దార్ కేశవ్, మండల వ్యవసాయ అధికారి రమేష్ , పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు అల్లాజి, ఉమా శంకర్, వెంకటేశు, గణేష్‌తో పాటుమండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల విస్తీర్ణ అధికారులు హాజరయ్యారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ మోహన్‌లాల్

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

**ఆత్మకూరు జనవరి 16 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అనుబంధ సంఘమైన తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 19నుండి జరగనున్న రాష్ట్ర రెండవ మహాసభల గోడ పత్రికను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు విలవరించినప్పటికీ అధికారులు అమలు చేయడంలో తీవ్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారుతీవ్రస్థాయిలో ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని గత శాసనసభ ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు కనీసం ప్రతినెలా వేతనాలు చెల్లించడంలో కూడా అటు ప్రజాప్రతినిధులు కానీ ఇటు ప్రభుత్వ అధికారులు కానీనిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే మున్సిపల్ కార్మికుల హక్కుల సాధన కోసంసంఘటిత కార్యక్రమాలు నిర్వహించి ఐక్య పోరాటాలు కొనసాగించేందుకు టియుసిఐ ఆధ్వర్యంలో విశేష కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈనెల 19న మహబూబాబాద్ లో జరగనున్న రాష్ట్ర రెండవ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యాలు హాజరై రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలోసామేలు, వెంకటేష్, వెంకటన్న తదితరులతో పలువురు మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



టియుసిఐ రాష్ట్ర మహాసభ గోడపత్రిక విడుదల చేస్తున్న నాయకులు

## హెల్త్ మార్ట్ ఫ్రూట్స్ షాపు ప్రారంభం



హెల్త్ మార్ట్ ఫ్రూట్స్ షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**అడ్డాకుల, జనవరి 16 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బలీదుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎన్. బాలకృష్ణ, నవీన్ వెల్టూరు స్టేజ్ దగ్గర నేషనల్ హైవే పక్కన నూతనంగా నిర్మించబడిన హెల్త్ మార్ట్ ఫ్రూట్స్ షాపును గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మనిషి ఆరోగ్యంగా ఉండడం వలన రోజురోజుకు ఆయుష్ పెరుగుతుంది. దీనికి కారణం మనిషికి ఉన్నంత ఆయుష భూమి మీద ఏ ప్రాణికి లేదు. తీసుకునే ఆహారంతో పాటు, మనం తీసుకునే ఆహారంలో ప్రతిరోజు ఒక ఆపిల్ పండు తింటే డాక్టర్ తో పని ఉండదు. అలాగే రోజు ఒక నిమ్మకాయ శరీరంలోకి తీసుకోవడం వల్ల మనిషి శరీరంలోని క్రొవ్వు దరిదాపులకు రాదు. పాలు తీసుకోవడం వల్ల ఎముకలకు చక్కటి ఔషధం. ప్రతిరోజు పండ్ల రసాలు తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యంగా, మేధాశక్తి పెంపొందించుటకు, మనిషి ఆయుష పెరుగుతుందని అన్నారు హెల్త్ మార్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ, మనిషికి అవసరం పడే డ్రై ఫ్రూట్స్, రాగి పాలు, ములికలనౌ ఐస్ క్రిమ్ చాయి, జాగ్రీ డ్రైఫ్రిట్స్, మిల్లెట్స్, అన్ని కలిపి హెల్త్ మార్ట్ షాపులో, ఎమ్మార్పీ ధరలకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్. భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జి. వెంకట్రామిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, దేవరాజు, మాజీ సర్పంచ్ ఆర్. శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు మాజీ ఎంపీటీసీలు దామోదర్ రెడ్డి, సి. వెంకటయ్య, చాపల సత్యరెడ్డి, ఎన్. శివశంకర్, మాజీ సర్పంచులు గట్టుయాదవ్, బోయిని రమేష్, తిరుపతి రెడ్డి, సి. వెంకటేష్, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిఎస్ మహేష్, టైలర్ రవి, టిఎంఆర్ నాయకులు, ఉప్పరి రామచంద్రయ్య, దిండు చంద్రశేఖర్ సాగర్, పట్నం సత్తన్న, డి. శేఖర్, అమ్మ పల్లి బాలు, వడ్డే శేఖర్, డి. రవిసాగర్, శ్రీనివాసులు, డి. వివేక్ సాగర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శబరిమలైకి బయలుదేరిన మద్దూర్ గురుస్వాములు

**మద్దూర్, జనవరి 16 ప్రభాతవార్త :** మద్దూరు మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వామి గురు స్వాములు 72 రోజులు దీక్ష పూర్తి చేసుకొని శబరిమలై అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ఇరుముడి కట్టుకొని గురువారం రోజుబయలుదేరి వెళ్లారు. ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మాలధారణ చేస్తే అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని గురుస్వామి మహేష్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన గురుస్వాములు బయలుదేరిన వారిలో ఉన్నారు.

## క్రీడాకారులకు దుస్తుల అందజేత



క్రీడాకారులకు దుస్తులను అందజేస్తున్న దృశ్యం

**మక్తల్, జనవరి16 ప్రభాతవార్త :** నేటి నుంచి ఈ నెల 20 వరకు ఒడిస్సా రాష్ట్రంలోని పూరి పట్టణంలో జరిగే జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనేందుకు ఎంపికైన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాక్రీడాకారులకు షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం గురువారం క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిషూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించిన విధంగానే జాతీయస్థాయి పోటీల్లోనూ ప్రతిభను కనబరిచి పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మేఘ వర్ష, అఖిల, మంజునాథ్, సాయికుమార్ లను శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య, పవన్ కుమార్, ఎస్. రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నారాయణపేట టౌన్, జనవరి16 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంలోని శ్రీ హంస వాహిని ఉన్నత పాఠశాలలో 201314 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి చదివిన పూర్వ విద్యార్థులు గురువారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరి కొకరు వారిచదువు, ఉద్యోగ జీవితంతో పాటు వివాహ విషయాలు మాట్లాడుకున్నారు. అదే విధంగా పాఠశాలలో పూర్వ జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. అనంతరంనాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు అనంత్‌రెడ్డి, గణపశ్రీనివాస్, రాజేష్ కుమార్, సిద్రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట్రములు, రవికుమార్, కిరణ్, జ్యోతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

## నవోదయ మాదిరి పరీక్ష విజయవంతం

**ఆత్మకూరు జనవరి 16 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోనిలిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్లో గురువారం రోజున వహించిన నవోదయ మాదిరి పరీక్షలు విజయవంతంగా కొనసాగిందని నిర్వాహకులుఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నవోదయ పాఠశాలలో విద్యనభ్యసించేందుకుగాను నిర్వహించనున్న నవోదయ ప్రవేశ పరీక్షల కోసం విద్యార్థిని విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు గురువారం రోజు ఆత్మకూర్ ,అమరచింత ,చిన్నచింతకుంట ,నర్వా ,మదనాపురం మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు నవోదయ మాదిరి పరీక్షను నిర్వహించినట్లుగా ఆయన తెలిపారు. ఈ పరీక్ష లో ఆత్మకూరుకు చెందిన నీరజ అమరచింతకు చెందిన మహాలక్ష్మి మదనాపురం మండలానికి చెందిన సంతోష్లు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచినట్లుగా ఆయన తెలిపారు.

## తప్పిపోయిన వ్యక్తి మృతి

**ఉప్పునుంతల, జనవరి 16 ప్రభాతవార్త:** మండలంలోని మొల్గర గ్రామానికి చెందిన బిక్షపతి (35) తన వ్యక్తి ఈనెల 9 నుంచి కనిపించకుండా పోయాడని మృతుని తండ్రి జంగయ్య ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కింద కేసునమోదు చేసినట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసుకొని విచారణ జరిపి ముమ్మరంగా పోలీస్ సిబ్బంది గాలింపు చేపట్టారు. దీంతో గురువారం ఉదయం 8 గంటల సమయంలో గ్రామానికి సమీపంలో ఉన్న దుందుభి వాగులో సమీపంలో ఉన్న పంది బండ దగ్గర గుర్తుతెలియని మృతదేహం ఉందని గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని గ్రామస్తుల సహకారంతో బయటకి వెలికి తీశారు. మిస్సింగ్ అయినబిక్షపతి కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తమ కుమారుడని గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మరణాన్ని గల కారణాలు తెలుసుకోవడానికి విచారణ చేపట్టినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

## ఎంపిడిఓకు వినతి

**ధన్వాడ, జనవరి16 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ధన్వాడలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుకు అనుమతి నివ్వాలని కోరుతూ షిరిడి సాయి, వినాయక సాయి యువజన సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో సాయి ప్రకాష్, ఎంపీఓ వెంకటేశ్వర్ రెడ్డిలకు వినతి పత్రం అందించారు సంత బజార్ మెయిన్ రోడ్డు చౌరస్తాలో వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని అందుకు అధికారులు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రంగయ్య, అంజయ్య, నరసింహులు, వెంకట్ రాములు, చంద్రకాంత్, శివ, కెంచ నారాయణ పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలో పియు క్రీడాకారుడి ప్రతిభ

**మహబూబ్‌నగర్, జనవరి 16 ప్రభాతవార్త:** యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, తమిళనాడులో జరుగుతున్న సౌత్ జోన్ పోటీలలో మౌలానా అజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలమూరు యూనివర్సిటీకి మధ్య జరిగిన క్రికెట్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరిచి మ్యాచ్ విజయంలో కీలకపాత్ర వహించిన పాలమూరు యూనివర్సిటీ క్రీడా ఆణిముత్యం అబ్దుల్ రఫీ వ్యక్తిగత స్కోర్ 62 సాధించాడు. పలువురు క్రీడాకారులు అబ్దుల్ రఫీని అభినందించారు.

## ప్రభుత్వ పథకాలపై సమన్వయ సమావేశం

**హాజరైన జిల్లా ఇన్చార్జి, జిల్లా మంత్రివర్యులు, ఉమ్మడి ఎమ్మెల్యేలు**

**గద్వాల జనవరి 16 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంనందు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజ నర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఉమ్మడిజిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అన్ని జిల్లాల కలెక్టర్లతో అధికారులతో హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భూనిర్వాసితులకు ఎక్కువ అవకాశం కల్పించాలన్నారు. మా ప్రాంతంలో ప్రాజెక్టులో భూ నిర్వాసితులు చాలామంది ఇళ్లను భూములను కోల్పోయి ఉన్నారన్నారు. వారికి ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత కల్పించాలని మంత్రి కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 తేదీ నాడు నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఈ పథకాలను గ్రామీణ ప్రాంతాల వరకు తీసుకువెళ్లాలి దీనిలో కీలకమైన పాత్రగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలో తీసుకువెళ్లి క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను జనవరి 26తేదీ నాడు ప్రవేశపెట్టడం జరుగుతుంది. రైతులకు, రైతు భరోసా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఈ సంక్షేమ పథకాలను అందించే విధంగా ఒక ప్రణాళిక ప్రకారం గ్రామసభలను ఏర్పాటు చేసిఅధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయాలన్నారు. అదే విధంగా కొన్ని గ్రామాలలో చిన్న, చిన్న ఇబ్బందులు ఉన్న వాటిని వెంటనే అధికారులు పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సంక్షేమ పథకాలలో అవకాశం కల్పించి ఇందిరమ్మ ఇల్లు లో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మరింత కొన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీఎంపీపీ విజయ్, జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు భగీరథ వంశీ, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

**గద్వాల జనవరి 16 ప్రభాతవార్త :** జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు ఇటిక్యాల మండలం లోని నందు షేక్ పల్లె, ఇటిక్యాల, కోదండపురం గ్రామపంచాయతీలో గురువారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన నాపెడ్ కంపోస్టు పెట్టు 18 వేల రూపాయలతో, పశువుల షెడ్ 86000 వేలు, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ 25 వేల వ్యయంతో నిర్మించిన పనులను ఆయన పరిశీలించారు. డిసెంబర్ మాసం నుండి మార్చ్ మాసంతం వరకు ఐదు నెలల యాక్షన్ ప్లాన్ క్రింద చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో గల జాబ్ కార్డ్ హోల్డర్లు, ఐదు ఎకరాల కన్నా తక్కువగా ఉండి పశువులు ఉన్న రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ శివ జ్యోతి, పిఏ లు లావణ్య, హసన్, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ ఏ లు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి బొల్లుగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు



ఎర్రవల్లిలో బొల్లగట్టు అంజనేయస్వామి ఆలయ సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే సతీమణి, అదనపు కలెక్టర్లు

**ఇటిక్యాల, జనవరి16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల బొల్లుగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం ఏఐసీసీ కార్యదర్శి చత్తీష్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సతీమణి, అడిషనల్ కలెక్టర్లు యాంకర్ ప్రదీప్ తల్లి ఇరవల్లికి చేరుకోగా వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగుల రవి ఆధ్వర్యంలో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వారిని అలంపూర్ జోగులాంబ ఆలయ ధర్మకర్త జోగుల సరస్వతి, రవి శాలువాతో సన్మానించారు. అనంతరం అలంపూర్ తాలూకా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి నివాసంలో తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నాగన్న, రాంప్రసాద్, జయరాం అంజి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట సహకారంలో జైపాల్ రెడ్డి పాత్ర మరువలేనిది

◆ వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి



కొత్తకోటలో జైపాల్ రెడ్డి జయంతిని జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**కొత్తకోట జనవరి 16 ప్రభాత వార్త:** తెలంగాణ యోధుడు, ఉత్తమ పార్లమెంటేరియన్ కేంద్ర మాజీ మంత్రి జయపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు కొత్తకోట మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళ్లు అర్పించారు. ఈ జయంతిని పురస్కరించుకొని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి ఎన్ జే బోయోజ్ మాట్లాడుతూ జయ పాల్ రెడ్డి తెలంగాణకు చేసిన సేవల గురించి మాట్లాడుతూ పాలమూరు ముద్దుబిడ్డ, కేంద్ర మాజీ మంత్రి ఎస్ జైపాల్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సహకారంలో ఆయన పాత్రను ప్రజలు ఎప్పుడు మర్చిపోరని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, మనోభావాలను కేంద్రానికి వివరించడంలో ప్రధాన పాత్ర పోషించాలని వారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో, తెలంగాణ ప్రజల స్వరాన్ని దేశానికి చేరవేయడంలో ఆయన కృషి అని వార్యమైంది సూదిని జైపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధనకు అంకితమైన ఒక మహనీయుడు. పల్లెనుండి ఢిల్లీ దాకా ఎదిగిన ఆరుదైన రాజకీయ నాయకుడు ఆయన చేపట్టిన అన్ని పదవులకు వన్నె తెచ్చారని గుర్తు చేశారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం చేసి అత్యంత కీలక పాత్ర పోషించిన మట్టి బిడ్డ మన పాలమూరు ముద్దుబిడ్డ ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడానికి జైపాల్ రెడ్డి పునాదులువేశారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జైపాల్ రెడ్డి పేరును పెట్టడం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విలువలతో జీవితాంతం ప్రజాసేవకే అంకితమైన జైపాల్ రెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించడాన్ని ఈ తరుణంలో ఆయన ఆశయాలు, ఆకాంక్షలను ముందుకుతీసుకపోవడంలో ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు బీచుపల్లి యాదవ్, పట్టణ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనివాసులు, మండలపార్టీ కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు శేఖర్‌రెడ్డి, శివ రాములు, విశ్వనాథం, మున్సిపల్ కౌన్సిలర్ రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ జేఎం మిషేక్, మాజీ వార్డు మెంబర్స్ సలీం ఖాన్, మోహన్‌రెడ్డి, బాల కొండయ్య యాదవ్, రవీందర్ రెడ్డి, జేసుభాష్, కాంగ్రెస్ పార్టీనాయకులు ఎండి ముస్తఫా, కరాటే శీను, కదిరి సాయిలు యాదవ్, జెకె రాజు, సంద వెంకటేష్, ఎండిఎజాజ్, రాసాల వెంకటేష్, భాస్కర్ యాదవ్, గోకరయ్య నాయుడు, బాల్‌రాజ్ యాదవ్, కురుమూర్తి నాయుడు, జె రత్నం, దేవదానం, ఎండి షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

● సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హన్మేష్




కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని ధర్నా చేస్తున్న దృశ్యం




వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, జనవరి 16 ప్రభాత వార్త:** అన్ని అర్హతలు ఉన్న కోటకొండ గ్రామాన్ని మండలకేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. హన్మేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన వెంటనే కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేపర్ణికరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డిలు హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంఏర్పడి సంవత్సరం పూర్తయి న ఇప్పటిదాకా కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయలేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కోటకొండ గ్రామాన్ని వెంటనే మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలం కోసం ఉద్యమాలు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. మండల కేంద్రం ఏర్పాటు కోసం కోటకొండ గ్రామంలో 155 రోజులు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపి గెలిచిన తర్వాత మండలాలు ఏర్పాటు చేయాల్సి న బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది. తమకు కావలసిన కొన్నింటిని మాత్రం ఏర్పాటు చేసుకొని మిగతా మండలాల సంగతి గాలికి వదిలేశారు అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే రకమైన వైఖరితో కోటకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయలేదు అన్నారు. దాంతో కోటకొండ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు మండలం ఏర్పాటు చేస్తామన్న హామీతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించారు. గెలిచిన తర్వాత మండలం వస్తుందో రాదోఅయోమయ పరిస్థితిలో ఉందన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పర్ణికరెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శివకుమార్ రెడ్డి స్పందించి కోటకొండ, గార్లపాడు, కాన్ కుర్తి లను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమం తప్పదన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో తేదీ 16,17,18 జనవరి 2025లలో మూడు రోజులపాటు సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమనికి పార్టీ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. దీనికి ప్రజలు యువకులు మండలాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు భాగస్వాములై జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ తరపున కోరుతున్నామనారు. ఆయా పార్టీల నాయకులు మద్దతును. ఈ కార్యక్రమంలో బి.రాము, కె.కాశీనాథ్ యాదగిరి, జయలక్ష్మి, ప్రశాంత్, వెంకట్ రాములు, హాజీ మల్లన్, హనుమంతు, ఇస్మాయిల్, చెన్నారెడ్డి, కొండ నరసింహులు, నారాయణ, ఎదురింటి రాములు, సుభాష్, టియుసిఐ జిల్లా కార్యదర్శి బినరసింహులు, ఎదురింటి నరసింహ, సౌజన్య, కే.సునీతసరళ, కృష్ణ, అంజి, ప్రతాప్, సలీం, కెంచే నారాయణ, భీమేష్, అబ్దుల్, చుక్క కేశవులు, నయుం, పిడిఎస్‌యు జిల్లాఅధ్యక్షుడు సాయి, గౌస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యం

**నారాయణపేట టౌన్, జనవరి 16 ప్రభాతవార్త :** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమేనని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రఘుపాల్ అన్నారు. దామరగిద్ద మండలం ఉడుములగిద్ద గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడలు నిర్వహించారు. విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యం అన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక ఎదుగుదలకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, హన్మంతు, భీంశప్ప, ప్రకాష్, భీంశప్ప, రామకృష్ణ, నర్సిములు, ఆశప్ప, దామోదర్ గౌడ్, నరసింహ, మల్లేష్, గోపాల్, నర్సిములు, నారాయణ ఉషప్పా బిఆర్ఎస్ నాయకులు నరసింహతో బాటు గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి




మాట్లాడుతున్న నవోదయ ప్రిన్సిపల్, పాల్గొన్న వివిధ ప్రవేశ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, పరిశీలకులు

**బిజినేపల్లి, జనవరి16 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించబోయే జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రవేశ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, పరిశీలకుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అదనపు కమిషనర్ రాజశేఖర్ రావు హాజరయ్యారు. ప్రవేశ పరీక్ష ఇంఛార్జి వి.భాస్కరాచారి స్వాగతోపాన్యాసం ఇస్తూ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పలు వివరాలను తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలలో శనివారం ఈ ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు ,ఇదివరకే ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు దరఖాస్తు చేసుకున్నటువంటి అభ్యర్థులు ఆన్లైన్లో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకుని హాజరుకావాలని సూచించారు. అలాగే ప్రవేశ పరీక్ష నిర్వహణలో పలు కేంద్రాల సూపరిండెంట్లు, పరిశీలకులు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను వివరించారు. ఆరవ తరగతిలో ప్రవేశానికి గాను నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6వేల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసి ఉన్నారని ఇందుకు సంబంధించి 27 మంది సెంటర్ సుపడెంట్లను ,27 మంది కేంద్ర పరిశీలకులను వివిధ జిల్లాల విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో నియమించినట్లు, దీనికి సంబంధించి ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ప్రత్యేక స్క్వాడ్ ను, పరిశీలకులను నియమించనున్నారని, వివిధ జిల్లాల పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారన్నారు. అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్రావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని వివిధ కేంద్రాల సూపర్డెంట్లు పరిశీలకులు ఎనిమిది లీటర్లు ఈ ప్రవేశ పరీక్షను ప్రతిష్టగా తీసుకొని అత్యంత జాగ్రత్తగా ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిర్వహించాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ జి జానకి రాములు మాట్లాడుతూ ప్రతి ఏటా నవోదయ ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులకు వివిధ శాఖల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వందన సమర్పణ చేశారు. అనంతరం ఈ శిక్షణ కార్యక్రమంలో పరీక్ష పరీక్ష నిర్వహణకు సంబంధించిన నాన్ కాన్ఫిడెన్షియల్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.

## వనపర్తి జిల్లాలో చెలరేగుతున్న మైనింగ్ మాఫియా

◆ తాటిపాములలో అనుమతులు లేకుండా యథేచ్ఛగా బ్లాస్టింగ్

◆ బ్లాస్టింగ్ ధాటికి ఇండ్లకు బీటలు

◆ బిసి పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్





తాటిపాముల గ్రామంలో పర్యటించి బాధితులతో వివరాలు తెలుసుకుంటున్న రాచాల యుగేందర్‌గౌడ్

**పెబ్బేరు జనవరి 16 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామంలో అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తున్న ప్రాంతాన్ని, బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బిఆర్ క్రషర్ యజమానులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎదేచ్ఛగా బ్లాస్టింగ్ చేస్తున్నా కూడా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ అక్రమ మైనింగ్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. గ్రామంలో సంవత్సరాలుగా అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తున్నారని, దీంతో ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని గ్రామంలోని ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక భయంతో జీవిస్తు న్నారని అన్నారు. బ్లాస్టింగ్ శబ్దానికి పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, గుండె జబ్బులు ఉన్నవారు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంద న్నారు. అక్రమ మైనింగ్, బ్లాస్టింగ్ కార్యకలాపాలు స్థానిక పర్యా వరణ వ్యవస్థకు కోలుకోలేని నష్టాన్ని కలిగించే అవకాశం ఉంద న్నారు. అనుమతుల గురించి జిల్లా మైనింగ్ అధికారి, స్థానిక తహసీల్దార్, ఎస్సైలకు ఫోన్ చేసి అడగగా బ్లాస్టింగ్ చేయడానికి తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారని అన్నారు. సరైన అనుమతులు లేకుండా, భద్రతా చర్యలు లేకుండా నిర్వహి స్తున్న అనధికారబ్లాస్టింగ్ కార్యకలాపాలను నిలిపివేసి, తాటిపాముల గ్రామంలోని నివాసితుల జీవితాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్యయాదవ్, రాష్ట్ర కార్య దర్శి వివిగౌడ్, నాయకులు మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, దేవరశివ, జితేందర్, మాజీసర్పంచ్ బజారయ్య, నాగరాజు యాదవ్, వెంకటయ్య, పోషన్న, సుబద్రమ్మ, సుశీలమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ వయోపరిమితిని పెంచే ఆలోచన విరమించుకోవాలి




మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

**మహబూబ్‌నగర్, జనవరి16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల రిటైర్మెంట్ వయోపరిమితిని పెంచాలనే ఆలోచనను విరమించుకోవాలనీ, పేదలకు విద్యను దూరం చేసే పాలకుల విధానాలను ఎండగట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం డిమాండ్ చేసింది. గురువారం మధ్యాహ్నం స్థానిక యు.టీ.ఎఫ్.కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్, ఎన్.వెంకటేష్‌లు మాట్లాడుతూ విద్య అనేది ఉపాధికోసం మాత్రమే కాదని మానవ సర్వతోముఖాభివృద్ధికి విద్య యొక్క విశిష్టతను సమాజం గుర్తించాలని అందుకు ప్రభుత్వం రాజ్యాంగ బద్దంగా ఉచితంగావిద్యనందించాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానం అమలు జరిగితే చదువు మధ్యలో మానేసే వారికి వృత్తివిద్యపేరుతో విద్యను దూరం చేసే విధానాలు, ఉన్నత విద్యను నిమ్న జాతులకు దూరంచేసే విధానాలను మేధావులు, విద్యావేత్తలు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని కోరారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చే విధానాలు సమాజానికి చేటని వీటిని నిలువరించకపోతే సమాజంలో అసమానతలు, మూఢనమ్మకాలు పెచ్చరిల్లుతాయని అభిప్రాయపడ్డారు. ప్రజలకు రాజ్యాంగ బద్దంగా నాణ్యమైన విద్యను అందించాలని అందుకోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిరంతర పోరాటం చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రిటైర్మెంట్ వయోపరిమితిని ఇప్పటికే 58 నుండి 61 సంవత్సరాలకు పెంచిందని, నిరుద్యోగులు, ఉద్యోగుల జీవన ప్రమాణాలు దృష్టిలో ఉంచుకొని పెంచాలనే ఆలోచనను విరమించుకోవాలనీ, ఈ కుబేర్‌లో పెండింగ్ లో ఉన్న జీపిఎఫ్, టిఎస్‌జిఎల్ఐ, సరెండర్ తదితర ఉపాధ్యాయుల డబ్బులు విడుదల చేయాలని, జిల్లాలో అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని, డీఈఓ దగ్గర పెండింగ్లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోజిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, ఆర్.నర్సిములు, జిల్లా కార్యదర్శులు మన్యం, అజయ్, కిష్యానాయక్, వెంకటయ్య, సుదర్శన్, ఖాదరయ్య, జయంతి, అర్చన జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ కె.శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వావిలాలలో ఉత్కంఠంగా సాగిన బండలాగుడు పోటీలు

◆ విజేతలకు శ్రీశివాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం



ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించిన నాయకులు

**ఇటిక్యాల, జనవరి 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వావిలాల గ్రామంలో వెలసిన శ్రీశివాంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలు పొందిన ఎద్దుల యజమానులకు బహుమతులకు ఎంపిక చేశారు. పాణ్యం తాలూకా పిన్నాపురం గ్రామానికి చెందిన వెంకట కృష్ణయ్య మొదటి బహుమతి 40వేలు. ఇటిక్యాల మండలం పాతర్ల గ్రామానికి చెందిన హ ర్షద్ బాషా. అబ్దుల్ బాషా సమానం రెండవ బహుమతి 30,వేలు. పెద్ద దగడ గ్రామం చిన్నంబావి మండలానికి చెందిన యశ్వంత్ యాదవ్ మూడోబహుమతి 20 వేలు. ఉండవల్లి మండలం కంచుపాడు గ్రామం నినికి చెందిన వడ్డేమాన్ ఆంజనేయ రెడ్డి నాలుగో బహుమతి 10వేలు. మల్లకల్ మండలం అమరవాయి గ్రామానికి చెందిన గోవర్ధన్ ఐదవ బహుమతి 5 వేలు పై ఎద్దుల యజమానులకు బహుమతులను శ్రీ శివాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు అందజేశారు.

**పొట్టేళ్ల పందెం పోటీలు:** వావిలాల గ్రామంలోని శ్రీ శివాంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం గ్రామ పెద్దలు పొటేళ్ల పందాలు నిర్వహించారు. ఈపోటీలలో గెలు పొందిన వారికి నాలుగు బహుమతులను ఎంపిక చేయగా కర్నూలు జిల్లా మిడుతూరు గ్రామం హనుమ రూ.20 వేలు, బింగుదొడ్డి గ్రామానికి చెందిన పరుషరాముడు రెండవ బహుమతి రూ. 15 వేలు, కర్నూలు జిల్లా ముల్లగుర్తి గ్రామానికి చెందిన భైరవ మూడవ బహుమతి రూ.10 వేలు అలాగే ఐజకు చెందిన నరసింహ నాలుగో బహుమతి రూ.5వేలు పొటేళ్ల యజమానులకు గ్రామ పెద్దలు శ్రీ శివాంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు.



పొట్టేళ్ల పందెంలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన గ్రామ పెద్దలు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



సల్కలాపూర్ తండాలో దేవాలయం కోసం భూమి పూజ చేస్తున్న దృశ్యం

**ఖిల్లాఘణపురం జనవరి 16 ప్రభాతవార్త :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి తమ సత్తా చాటాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని సల్కలాపురం గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తోపాటు, సల్కలాపురం గ్రామపంచాయతీలోని తండాలో ఆంజనేయస్వామి నూతన దేవాలయం నిర్మాణం కోసంకు పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు పరుచుతున్నామనీ, రెండు లక్షల రుణమాఫీ, 26 నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులు ఎంపిటిసిలు, జెడ్పిటిసిలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, వెంకట్రావు, ఆగారం, ప్రకాష్ ఎస్సీ రమేష్, సాయి చరణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూతపడిన అంగన్‌వాడీ కేంద్రం

◆ చీకర్లగడ్డ తండా అంగన్‌వాడీ కేంద్ర నిర్వహణపై అధికారులు స్పందించాలని తండావాసుల వినతి



మూతపడి ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

**ధన్వాడ, జనవరి 16 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలోని చీకర్లగడ్డ తండా అంగన్వాడి కేంద్ర నిర్వాహణపై అధికారులు స్పందించాలని తాండావాసులు కోరుతున్నారు. గతకొన్ని రోజుల నుంచి ఇక్కడ పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త ఆరోగ్యం బాగా లేకపోవడంతో నిర్వహణ కొనసాగడం లేదని తండావాసులుకోరుతున్నారు. గత కొన్ని రోజుల నుంచి కేంద్రం మూతపడి ఉందని పలువురు వాపోతున్నారు. ఈ విషయంలో అధికారులు స్పందించి చర్యలు చేపట్టి అంగన్వాడి కేంద్రం గురువారం సైతం మూతపడి ఉంది. దీనివల్ల కేంద్ర నిర్వహణఅస్తవ్యస్తంగా మారింది. ఈ విషయంలో అధికారులు స్పందించి ప్రత్యామ్నయ చర్యలు చేపట్టి అంగన్‌వాడి కేంద్రం తెరుచుకునే విధంగా చూడాలని కోరుతున్నారు.

## కేపీఎల్ విజేత జైశ్రీరామ్ యూత్



విజేతలకు బహుమతులు అందజేస్తున్న జూలూరు బాలస్వామి

**వెల్దండ, జనవరి16, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కొట్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో జైశ్రీరామ్ యూత్ మొదటి బహుమతి సాధించింది. గత మూడు రోజులుగా నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జై శ్రీరామ్ యూత్ కు స్పాన్సర్ జూలూరి బాలస్వామి రూ.8 వేల నగదు తో పాటు షీల్డ్‌ను బహుకరించారు. ద్వితీయ బహుమతి వీకింగ్స్ జట్టుకు రూ.5 వేలతో పాటు షీల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజు, దశరథం యాదవ్, బలరాం యాదవ్, వెంకటనారాయణ, సక్రునాయక్, జంగయ్య, పరమేష్ మాదిగ, అర్జున్, నిర్వాహకులు చందు, శివ, రవి యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కళాబృందంతో రోడ్డు భద్రతపై అవగాహన



కళాబృందంతో బస్టాండ్‌లో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**వనపర్తి క్రైమ్ జనవరి 16 ప్రభాతవార్త:** రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్క వాహనదారుడు భద్రత నియమావళిని పాటించాలని తెలంగాణ సాంస్కృతిక కళా బృందంతో గురువారం బస్టాండ్ ప్రాంతంలోవాహన దారులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డిటిఓ మానస మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణమేమిన్న ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతలు పాటించి నడుచుకోవాలన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం వనపర్తి లో ఉన్న ఆటో యూనియన్ డ్రైవర్లకు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. 45 మందికి స్కిన్ చేయగా అందులో 52 రకాల పరీక్షలు నిర్వహించి నిర్ధారించారు అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఓ సాబేర్ బాను, సైదులు, సంతోష్, కార్తికేయ, ఇందిరమ్మ, వెంకటేష్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఈదమ్మ మందాతకు పట్టు వస్త్రాలు సమర్పణ



ఈదమ్మ మందాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 16 ప్రభాతవార్త:** వెల్దండ మండలం చెర్కూర్ గ్రామంలో వెలసిన ఈదమ్మమందాత బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలిశ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజితారెడ్డిలు గురువారం పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, గోళి శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈదమ్మ మాంధాత జాతర ఉత్సవాలను గ్రామ ప్రజలు కలిసికట్టుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని, జాతర సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో భీమయ్యగౌడ్, నరసింహ ముదిరాజ్, నిరంజన్, భాస్కర్ రావు, జంగిలియాదగిరి, శ్రీను మైసయ్య, లాలయ్య, భాషా, అలీ, నాగయ్య, ప్రసాద్, పోలే అశోక్, జంగయ్య, కొండల్, సందీప్, రామచంద్రయ్య, ప్రవీణ్, శేఖర్, గణేష్, రవికుమార్, తో పాటు తదితరులు ఉన్నారు.

## సంఘం బలోపేతానికి కృషి

**కల్వకుర్తి, జనవరి 16 ప్రభాతవార్త:** ఆర్యవైశ్య మహాసభ నాగర్‌కర్నూల్ జిల్లాలో బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు జిల్లా మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ చెప్పారు. సంఘం బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలన్నారు. జిల్లాలో పలుసమావేశాలు నిర్వహించి ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఈ నెల 24నచారకొండ మహాసభ ఎన్నిక ఉంటుందని చెప్పారు. 28న జిల్లా మహాసభకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభించినట్లు బచ్చురామకృష్ణ తెలిపారు. గురువారంకొట్ర మాజీ సర్పంచ్ బాలస్వామికి సంఘం సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కొండూరు కృష్ణయ్య ఉన్నారు.



సభ్యత్వ రసీదులను అందజేస్తున్న దృశ్యం



కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ సూదిని జైపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

# సూదిని జైపాల్‌రెడ్డికి ఘన నివాళి

◆ చిరస్మరణీయుడు కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, జనవరి 16, ప్రభాతవార్త:** జాతీయ భావజాలంతో ఉన్నత స్థాయికి ఎదిగిన కల్వకుర్తి మట్టి బిడ్డ, ఉత్తమ పార్లమెంటరీయన్ గ్రహీత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.వెల్దండ మండలం కొట్ర జంక్షన్ వద్ద గురువారం సూదిని జైపాల్‌రెడ్డి 83వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి సూదిని జైపాల్‌రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యేగా, పార్లమెంట్, రాజ్యసభ సభ్యులుగా పనిచేసి కేంద్రమంత్రి స్థాయి వరకు ఎదిగారన్నారు. ఏ హోదాలో పనిచేసిన ఆ హోదాకు వన్నె తెచ్చిన వ్యక్తిగా కొనియాడారు. దేశ రాజకీయాల్లో లౌకిక, జాతీయ భావజాల స్ఫూర్తితోవ్యక్తిత్వ రాజకీయాలకంటే నమ్మిన సిద్ధాంతాలు,విలువలు, పునాదులతో కూడిన రాజకీయాలతో ఉన్నత స్థాయికి ఎదిగిన మహో న్నత నాయకుడు జైపాల్‌రెడ్డి అని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా సంక్షేమ పథకాలు,ఎన్నో మార్పులు చేపట్టి, సాంకేతిక పరిజ్ఞానం జోడించి సామాజిక అభివృద్ధికిదోహద పడిన నాయకుడిగా జైపాల్‌రెడ్డి చిరస్మరణీయుడిగా నిలిచిపోతా రన్నారు. కార్యక్రమంలో పిసిబి మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్‌లు యెన్నం భూపతిరెడ్డి, బృంగిఆనంద్‌కుమార్,ఆర్యవైశ్య మహాసభజిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ,మార్కెట్ కమిటీ చైర్మన్‌ఉమామనీలా సంజీవ్‌యాదవ్, నాయకులు రామచంద్రారెడ్డి, సురేందర్ రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, మోతిలాల్‌నాయక్, షాన్‌వాజ్‌ఖాన్, పర్వత్‌రెడ్డి, బాలునాయక్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి,జగన్, మట్ట వెంకటయ్యగౌడ్, కేశమల్ల కృష్ణ, అలీ, నారాయణ నాయక్, పుల్లయ్య, శ్రీనివాస్ యాదవ్,రామస్వామి, పడకంటి వెంకటేష్, కృష్ణ ముదిరాజ్, పోలే రాజు, తలారి నరసింహ తోపాటు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 16 ప్రభాతవార్త:** జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులపై గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడారు. మండలాల్లో తమకు ఇందిరమ్మ ఇండ్లు కావాలని జర్నలిస్టుల నుంచి వినతులు వస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను పరిశీలించి జర్నలి స్టులకు ఇందిరమ్మ ఇండ్లు అందజేసేలా నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై సమీక్షలో ప్రస్తావించిన ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

## ప్రజలకు ప్రభుత్వానికి వారధి వార్త దినపత్రిక

■ నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ

**నారాయణపేట టౌన్, జనవరి 16 ప్రభాతవార్త :** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వార్త దిన పత్రిక పనిచేస్తుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. వార్త తెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్ 2025ను గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం మీటింగ్ హాల్ లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆవిష్కరించారు. వార్త దినపత్రిక నారాయణపేట టౌన్ రిపోర్టర్ నర్సింహ,టి యుడబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కె.నారాయణరెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ సభ్యులు రఘు, సూరి నక్క శీనులు ఆవిష్కరణలో ఉన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ వార్త తెలుగు జాతీయ దినపత్రిక పత్రిక రంగంలో లక్షలాది కథనాలను రాసి ప్రజాపక్షాన నిలబడుతూ వస్తుందని అభినందించారు. ప్రజలకు ప్రభుత్వా నికి మధ్య వారధిగా కొనసాగుతూ నిజాలను నిర్భయంగా తెలుపుతున్నందుకు యాజమాన్యాన్ని జర్నలిస్టులను ఎస్పీఅభినందించారు. ప్రజాసమస్యలను వెలికి తీసివాస్తవ కథనాలు రాయాల న్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల మోహన్ రాజ్, శ్రీనివాస్‌తోబాటు తదితరులు ఉన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి. అమరేందర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 16 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా (రెవెన్యూ) పి. అమరేందర్ గురువారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలోని తన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నల్గొండ జిల్లా జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేసి,జిల్లాకు అదనపు కలెక్టర్‌గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది, వివిధశాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మంత్రి నిర్వహిం చిన సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ తో కలిసి హాజరయ్యారు.



## కమనీయం ఉమసదుల కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

వేదమంత్రాల నడుమబొగ మహేశ్వరంలోని మండపంలోఉమాసదుల కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ, అనురాధ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ ధర్మకర్త చైర్మన్ భీరం మాధవరెడ్డి మహకృతువును దగ్గరుండి పర్యవేక్షించారు. కళ్యాణం అనంతరం అధిదంపతులకు తలంబ్రాలుపోసి తన్మయత్వం పొందారు. రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చిన భక్తి శ్రద్ధలతో మునిగిపోయారు. భక్తుల కు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఆలయం దగ్గర నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి.




ఉమసదుల కళ్యాణ వేడుకను తిలకిస్తున్న భక్తులు

# అంబరాన్నంటిన జనహృదయ నేత జన్మదిన వేడుకలు

**ఊర్కొండ, జనవరి 16, ప్రభాతవార్త:** జన హృదయ నేత, పేదల పెన్నిది, కరోనా కష్ట కాలంలో దేవుడిలా ఆదుకున్న వ్యక్తి, యంగ్ అండ్ డైనమిక్ లీడర్, మాధారం గ్రామ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఊర్కొండ మండల కేంద్రంలోని జడ్చర్ల-కల్వకుర్తి ప్రధాన రహదారి ప్రక్కన కాంగ్రెస్, డీఎన్ఆర్ యువసేన సభ్యులు ఘనంగా నిర్వహించారు. గురువారం మాధారం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు జన హృదయ నేత ధ్యాప నిఖిల్‌రెడ్డి ఇంటి నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టి ఊర్కొండ మండల కేంద్రానికి చేరుకున్నారు. ఊర్కొండ మండల కేంద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ, డీఎన్ఆర్ యువసేన సభ్యులు టపాసులు పేల్చి ధ్యాప నిఖిల్‌రెడ్డికి ఘన స్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఊర్కొండ మండల కేంద్రంలో జడ్చర్ల-కల్వకుర్తి ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన కేక్‌ను ధ్యాప నిఖిల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీఎన్ఆర్ యువసేన సభ్యులు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగాపలువురు నాయకులు మాట్లాడుతూ పేదల ప్రజల ఆశాజ్యోతి, ఆపదలో నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సమకాలిన రాజకీయాలను ఒంట పట్టుకొని ముందుకు సాగుతున్నారని, నవతరం నాయకుడు నిఖిల్‌రెడ్డి ఆయురోగ్యారోగాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వారు పేర్కొన్నారు. ధ్యాప నిఖిల్‌రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శనీయమని, జన హృదయ నేత జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొనడం చాలా అదృష్టకరమన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో మరిన్ని పదవులు అధిరోహించాలని కోరారు.



జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం



అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# ప్రభుత్వ ఉద్యోగులందరికి బదిలీలు సాధారణం

■ మంచి పేరు, గుర్తింపును సంపాదించుకోవాలి: నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

■ బదిలీపై వెళ్ళిన అదనపు కలెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు

■ నూతన అదనపు కలెక్టర్ ఘన స్వాగతం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 16 ప్రభాతవార్త:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు, సర్వసాధారణమని ఈ విషయంలో వారు ఏ ప్రాంతానికి బదిలీపై వెళ్ళిన తమకంటూ ఒక గుర్తింపును మంచి పేరు సంపాదించుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా (రెవిన్యూ) అదనపు కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న కే.సీతారామారావు జిల్లాకు విశిష్ట సేవలు అందించారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. అదనపు కలెక్టర్‌గా కే.సీతారామారావు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో జిల్లాలో అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టారని, జిల్లాలో ప్రజా ప్రయోజన కార్యక్రమాలలోజిల్లా అధికార యంత్రాం గంతో మమేకమై పని చేశారన్నారు. జిల్లా అభివృద్ధి, రెవిన్యూ అంశాలు ధరణి వంటి ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేశారని, ఆయన సేవలపై కలెక్టర్ ఈ సందర్భంగా కొనియాడారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అహర్నిశలు విశేష కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా కే సీతా రామారావు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహించినందుకుసంతోషంగా ఉందని,విధి నిర్వహణలో సహకరించిన జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో తాను పని చేసినసమయంలో అన్ని శాఖల అధి కారులు, సిబ్బంది ఎంతో సహకరించారని వారి సహకారం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ధరణి, శాసనసభ, పార్లమెంట్ఎన్నికలలో,అనేక విషయాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పనులను పూర్తి చేసి ఏమాత్రం పెండింగ్ లేకుండా చేయడంలో వారి పాత్ర ఎంతో ఉందని తెలి పారు. అలాగే జిల్లా స్థాయి అధికారులతో పాటు కింది స్థాయి అధికా రులు, సిబ్బంది చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని సమావేశం లో వివరించారు. ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు దేవసహాయం, అమరేందర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుఅరుణారెడ్డి,యాదగిరి,కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లాఅధికారులు రమేష్, రామ్లా,ఖాజా అలీ,అఫ్సర్, ఫిరంగి,రజినీ,నరేందర్‌రెడ్డి,రామ్మోహన్రావు, సీతారాంనాయక్, శ్రీని వాసులు,స్వరాజ్యలక్ష్మి, ఆర్డీవోలు,తహసీల్దార్లు, మునిసిపల్ కమిష నర్లు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు బదిలీపై వెళ్తున్న అదనపు కల ెక్టర్ కేసీతారామారావుకుశాలువాలు,పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలని బంధువుల ధర్నా

■ ఇద్దరు యువకులు.. మరో వృద్ధ మహిళ మృతి

■ పాలమూర్ చౌరస్తాలో బైఠాయించిన మృతుల బంధువులు

**కల్వకుర్తి, జనవరి 16 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన జోగు బంగారయ్య, జోగు మహేష్‌లు ఆటో-కారు అతివేగంగా ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో సంఘటన స్థలలోమృతి చెందారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రురాలు నాగమ్మ బుధవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన కారు టీఎస్ 07 జీవై 7973 యజమాని మృతులకు పరిహారం చెల్లించాలని స్థానిక పాలమూరు చౌరస్తాలో మృతుల బంధువులు ఎమ్మార్పీఎస్ నాయకులు దేవరకొండ-పాలమూర్ చౌరస్తాలో బైఠాయించి నిరసన తెలిపారు.

**మృతులకు రూ.30 లక్షల పరిహారం అందించాలి:** రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన మృతులకు ఒక్కొక్కరికి రూ.30 లక్షల చొప్పున పరిహారంగా ఇవ్వాలని మృతుల కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠా యించి నిరసన తెలిపారు.కారు యజమాని సుదర్శన్‌రెడ్డి మృతు లకు రూ.30లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించడంతో దేవర కొండ-మహబూబ్‌నగర్‌రోడ్డుపై వాహనాలుభారీగా నిలిచిపోవడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కల్వకుర్తి సీఐ నాగార్జున బాధితులతో మాట్లాడడంతో రాస్తారోకో విరమించారు. రాస్తారోకో సంఘటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాకల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ నాగార్జున, ఎస్సైలు మాధవరెడ్డి, వీరబాబు, మహేందర్, తదితరులు ఎలాంటి అవాంఛ నీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమా దంలో మృతిచెందిన కుటుంబసభ్యులను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ఆసుపత్రిలో పరామర్శించారు. బాధితుల కు తక్షణ సహాయం కింద ఆర్థిక సహయం అందజేశారు. ప్రభుత్వ పరంగా మృతుల కుటుంబాలను ఆదుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



రాస్తారోకో చేస్తున్న మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు



రాస్తారోకోతో భారీగా నిలిచిపోయిన వాహనాలు



మృతదేహల వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

## పారదర్శకంగా లబ్ధిదారుల నమోదు

**నవాబుపేట, జనవరి 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలులోకి తెస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధి దారుల జాబితాను రూపొందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా గురువారం నవాబ్‌పేట్ మండలపరిధిలోని కూచూరు,ఇప్పటూరు,కారూరు, మల్రెడ్డిపల్లి, చెన్నారెడ్డిపల్లి గ్రామాలలో ప్రత్యేక అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచా యతీ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వసంక్షేమ పథకాల అమలుపై సమీక్ష పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగాఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, అగ్రికల్చర్ ఏఈ శంకరమ్మ (శ్వేత), కూచూరు విలేజ్ సెక్రటరీ విజయలక్ష్మి, ఎన్ఆర్ఈజీఎస్,టిఏ ముజీబ్, రామాంజనేయులు తోపాటు కూచూరు గ్రామ ప్రజా ప్రతినిధులు రామచంద్రారెడ్డి, నారాయణరెడ్డి, తాణెం సురేష్, సంతోష్,పిట్టలరవి, శేఖర్‌జోగు శ్రీనివాసులు, కరోబార్ చంద్రయ్య, రాములు, గ్రామస్తులు, యువకులు గ్రామసభలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలువాలి

- ఆర్థికంగా ఆదుకోవాలి : మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, జనవరి 16 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన యువకులు జోగు బంగారయ్య, మహేష్, వృద్ధురాలు నాగమ్మ మృతికి కారణమైన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రమాదానికి కారణమైన వ్యక్తి మానవతా దృక్పథంతో మృతుల కుటుంబాలను, అనాథలైన చిన్న పిల్లలను ఆదుకోవాలని ఆయన కోరారు. బతికున్న వ్యక్తులు డబ్బులను చనిపోయిన కుటుంబాలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రమాదం చేసిన వ్యక్తిపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అజాగ్రత్తగా వేగంగా కారు నడపడం వల్ల మూడు కుటుంబాలు వీధిన పడ్డాయని కోరుకుంటూ సంబంధిత వ్యక్తి ఆర్థికంగా ఆ కుటుంబాలకు చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు.

# స్వయం ఉపాధిలపై యువత దృష్టి సారించాలి



అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



విజేతలకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

నడవాలని ఆయన సూచించారు. గ్రామంలో గత 5 రోజులుగా క్రీడలను నిర్వహించిన నిర్వాహకులు రాజశేఖర్, ఉదయ్,సతీష్ ,ధర్మేందర్లను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బాలచంద్రయ్య, రమేష్, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, పెద్ద శ్రీనివాస్ రెడ్డి, మణిగిల్లా తిరుపతి రెడ్డి, రవి, గట్టు యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, టైలర్ రవి, బాబిరెడ్డి, వివేక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తన రక్తంతో చిత్రాన్ని బహుకరించిన అభిమాని షాకేర్



ధ్యాప నిఖిల్‌రెడ్డికి చిత్రాన్ని బహుకరిస్తున్న అభిమాని షాకేర్

**ఊర్కొండ, జనవరి 16 ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం గ్రామ మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ యువనాయకులు షాకేర్ తనరక్తంతో వేసిన చిత్రాన్ని బహు మతిగా ఇచ్చితన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భం గా యువ నాయకుడు షాకేర్ మాట్లాడుతూ మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అనునిత్యం ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని నేనున్నానంటూ భరోసా కల్పించి ఆర్థికంగా ఎంతో మందికి సహాయం చేసే గుణం కలిగినటువంటి నిఖిల్‌రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఊర్కొండ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ప్రజల గుండెల్లో తన స్థానం..ప్రజల కోసమే తన రాజకీయ ప్రస్థానం గా ధ్యాప నిఖిల్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. జన్మదిన వేడుకల్లో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## అదుపు తప్పి లారీ బోల్తా...



బోల్తా పడిన లారీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 16 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో హైద్రాబాద్ చౌరస్తాలో లారి అదుపుతప్పి బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కల్వకుర్తి సమీపంలోని ఓ జిన్నింగ్ మిల్ నుంచి పత్తి గింజలు (పత్తి తీసినవి) లోడుతో హైద్రాబాద్ వైపు వెళ్తున్న లారి పరిమితికి మించి పత్తి గింజల బస్తాలను రవాణా చేయడంతో ఓవర్ లోడ్‌తో ఒక వైపుకి ఒరిగింది. దీంతో అదుపు తప్పి హైద్రాబాద్ చౌరస్తాలో మలుపు వద్ద బోల్తా పడింది. ఈ సంఘటనలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, మాజీ సర్పంచి బృంగి ఆనంద్ కుమార్‌లు సంఘటన స్థలాన్ని సందర్శించారు. కల్వకుర్తి సీఐ నాగార్జున ఎస్ఐ మాధవరెడ్డి, ఎస్ఐలు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

**పరిమితికి మించి రవాణా చేసే వాహనాలపై చర్యలు తీసుకోండి: ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి**

సరుకులు రవాణా చేసే వాహనాలు పరిమితికి మించి (ఓవర్ లోడ్)తో వెళ్ళడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి పేర్కొన్నారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణ రెడ్డి వెంటనే రవాణా శాఖ అధికారితో మాట్లాడుతూ సరుకులు రవాణాచేసే వాహనాలు పరిమితికి మించి సరుకుల ను రవాణా చేస్తున్నాయని, వాటిపై నిఘా ఉంచి ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలను వెంటనే సీజ్ చేయాలని ఆయన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**వనపర్తి క్రైమ్ జనవరి16 ప్రభాతవార్త:** రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్క వాహనదారుడు భద్రత నియమావళిని పాటించాలని తెలంగాణ సాంస్కృతిక కళా బృందంతో గురువారం బస్టాండ్ ప్రాంతంలోవాహన దారు లకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం వనపర్తి లో ఉన్న ఆటో యూనియన్ డ్రైవర్లకు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఓ సాబేర్ బాను, సైదులు, సంతోష్,కార్తికేయ,ఇందిరమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు